నేరాల నియంత్రణకు కృషిచేయాలి

- ఇన్‌చార్జి సీపీ సింధూశర్మ

సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి సీపీ సింధూశర్మ

వినాయక్‌నగర్,జనవరి 3 : నేరాల నియంత్రణకు కృషిచేయాలని, ఇందుకు అవసరమైన ప్రణాళికను రూపొందించుకోవాలని ఇన్‌చార్జి సీపీ సింధూశర్మ సిబ్బందికి సూచించారు. జిల్లాకేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఏసీపీలు, సీఐలు, ఎస్‌హెచ్‌వోలు, ఎస్సైలతో శుక్రవారం సమావేశం నిర్వహించి, పలు సూచనలు చేశారు. అధికారుల సూచనలు తప్పక పాటించాలన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలపై దృష్టి సారించాలని, కోర్టు కేసుల విషయంలో త్వరితగతిన స్పందించాలని, పెట్రోలింగ్ వ్యవస్థను ముమ్మరం చేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) బస్వారెడ్డి, ప్రొబేషనరీ ఐపీఎస్ సాయికిరణ్, నిజామాబాద్ ఆర్మూర్, బోధన్, సీఎస్‌బీ, సీసీఎస్, సైబర్ క్రైమ్‌తోపాటు వివిధ విభాగాల ఏసీపీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదంలో వివాహిత మృతి

డిచ్‌పల్లి, జనవరి 3 : వేగంగా వెళ్తున్న బైక్‌కు కుక్క అడ్డు రావడంతో అదుపుతప్పి కింద పడిన ఘటనలో భార్య మృతిచెందగా, భర్తకు తీవ్ర గాయాలయ్యాయి. డిచ్‌పల్లి ఎస్సై షరీఫ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన నడిపోళ్ల సుబ్బయ్య భార్య లత (34)తో కలిసి బైక్‌పై శుక్రవారం నిజామాబాద్‌కు వెళ్తున్నాడు. ధర్మారం(బీ)లోని బ్యాంకు ఆఫ్ బరోడా వద్ద వీరి బైక్‌కు కుక్క అడ్డురావడంతో అదుపుతప్పి కింద పడడంతో లత తలకు గాయాలయ్యాయి. ఆమెను 108 అంబులెన్స్‌లో జిల్లా దవాఖానకు తరలించగా కొద్దిసేపటికే మృతిచెందింది. మృతురాలి అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మహిళ దారుణహత్య

వినాయక్‌నగర్, జనవరి 3 : నిజామాబాద్ మండల పరిధిలోని సారంగాపూర్‌లో ఉండే మహిళను గుర్తుతెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేశారు. ఆరోటౌన్ ఎస్సై రామారావు తెలిపిన వివరాల ప్రకారం.. సారంగాపూర్‌లో ఉండే దుబ్బాక సాయమ్మ (58) అదే ప్రాంతంలోని ఓ ప్రైవేటు గోడౌన్‌లో స్వీపర్‌గా పనిచేసేది. గురువారం రాత్రి ఆమె ఇంట్లో ఉండగా గుర్తుతెలియని దుండగులు తలపై ఆయుధంతో దాడి చేయగా.. తీవ్ర రక్తస్రావంతో అక్కడికక్కడే మృతిచెందినట్లు వెల్లడించారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు.. శుక్రవారం ఉదయం ఘటనాస్థలాన్ని పరిశీలించి, వివరాలు సేకరించారు. మృతురాలి పెద్ద కూతురు సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

దీపంతో ఇల్లు దగ్ధం : రూ. 3 లక్షల ఆస్తి నష్టం

వినాయక్‌నగర్, జనవరి 3 : ఇంట్లో వెలిగించిన దీపంతో ఇల్లు దగ్ధమైన ఘటన నగర శివారులోని అర్సపల్లిలో శుక్రవారం ఉదయం చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. భగత్ కాలనీ నివసించే చంద్రగిరి అశోక్, కుటుంబీకులు ఇంట్లో దీపం వెలిగించి, పని నిమిత్తం బయటికి వెళ్లారు. కొద్ది సమయానికే ఆ ఇంట్లో నుంచి పెద్ద ఎత్తున పొగలు రావడాన్ని గమనించిన స్థానికులు.. వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం ఇచ్చారు. నిమిషాల వ్యవధిలోనే మంటలు చెలరేగి వస్తువులన్నీ దగ్ధమయ్యాయి. ఫైర్ సిబ్బంది ఘటనాస్థలానికి వెళ్లి మంటలు ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో సుమారు రూ. 3 లక్షల ఆస్తినష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు.

కలెక్టరేట్‌లో సావిత్రీబాయి పూలే జయంతి..

తెలంగాణ యూనివర్సిటీలో..

నగరంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో..

బోధన్‌లోని ప్రభుత్వ మధుమలంచ హైస్కూల్‌లో..

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి

నమస్తే తెలంగాణ యంత్రాంగం, జనవరి 3 : మొదటి మహిళా ఉపాధ్యాయిని, అట్టగుడువర్గాల అభ్యున్నతికి కృషిచేసిన సావిత్రీబాయి పూలే జయంతిని జిల్లావ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పలు పాఠశాలల్లో ఆమె జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవవాన్ని నిర్వహించారు. వివిధ మండలాలు, గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఆమె విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టరేట్‌లో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి అదనపు కలెక్టర్ అంకిత్, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లాకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు ఆధ్వర్యంలో, డిచ్‌పల్లి మండలంలోని ఆదర్శ పాఠశాలలో, రుద్రూర్‌లోని ఫుడ్ సైన్స్ కళాశాలలో, టీయూలో, జక్రాన్‌పల్లి జడ్పీహెచ్ఎస్‌లో, జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో, జిల్లాకేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, జిల్లాకేంద్ర గ్రంథాలయంలో, జిల్లా కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, నగరంలోని బీజేపీ కార్యాలయంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. జక్రాన్‌పల్లి ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంగ్లిష్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి ఇంగ్లిష్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిత్యశ్రీ, హర్ష, (తొర్లికొండ పాఠశాల), స్వాతి (సికింద్రాపూర్) నిలిచారు.

రుద్రూర్‌లోని ఫుడ్ సైన్స్ కళాశాలలో..

మాక్లూర్ మండలం దాస్‌నగర్ ఎంజేపీ బీసీ గురుకుల పాఠశాలలో ..

మోర్తాడ్‌లో సావిత్రిబాయిపూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దళితసంఘం నాయకులు

ఏర్గట్ల కేజీబీవీలో..

నందిపేట్ మండలం అయిలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

కొనసాగుతున్న హమాలీల సమ్మె

ఒంటికాలిపై నిల్చుని నిరసన తెలుపుతున్న హమాలీలు

రుద్రూర్, జనవరి 3 : వర్ని మండలంలో సివిల్ సప్లయిస్ హమాలీలు చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతున్నది. శుక్రవారం ఒంటి కాలుపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హమాలీ కూలీలకు రూ. 29 చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించి 13 నెలలు గడుస్తున్నా అమలుచేయకుండా, మభ్యపెడుతూ వస్తున్నారని అన్నారు. సమ్మె ప్రారంభించి మూడు రోజులు గడుస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో షారూక్, జావిద్, గౌస్, ఖాజా మొయినుద్దీన్, మాలానీ బీ, యూసుఫ్, శ్రీశైలం పాల్గొన్నారు.

హెచ్ఎంపై ఉపాధ్యాయుల ఫిర్యాదు

- ధర్పల్లి జడ్పీహెచ్ఎస్‌లో విచారణ చేపట్టిన ఎంఈవో

ధర్పల్లి, జనవరి 3 : హెచ్ఎం, ఉపాధ్యాయుల మధ్య గొడవలతో ధర్పల్లి జడ్పీహెచ్ఎస్ వివాదాలకు కేరాఫ్‌గా మారింది. పాఠశాలలో కొన్నినెలలుగా జరుగుతున్న పరిణామాలతో ప్రభుత్వ పాఠశాల ప్రతిష్ట దిగజారడంతోపాటు విద్యార్థులు నష్టపోతున్నారు. పాఠశాలలోని పరిస్థితులపై 10 రోజుల క్రితం పాఠశాలలోని 20 మంది ఉపాధ్యాయులు రూరల్ ఎమ్మెల్యే, డీఈవోతోపాటు ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్‌కు సైతం ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. గతంలో హెచ్ఎం ఘన జ్యోతిరాణి, ఉపాధ్యాయుల మధ్య గొడవ రచ్చకెక్కడంతో లోలోపల సద్దుమణిగింది. కానీ ప్రస్తుత పరిణామాలతో వివాదం మరింత ముదరడంతో డీఈవో అశోక్.. అంతర్గత విచారణ చేపట్టాలని రూరల్ ఎంఈవో సేవాలాల్‌కు సూచించారు.

ఆయన శుక్రవారం ధర్పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విచారణ చేపట్టారు. హెచ్ఎం, ఉపాధ్యాయులను విచారించి, వివరాలపై ఆరా తీశారు. పాఠశాలలోని లైబ్రరీని ఏడాది కాలంగా తెరవడం లేదని తెలుసుకున్న ఎంఈవో.. లైబ్రరీని తెరిచి చూడగా చెత్తచెదారంతో స్టోర్ రూమ్‌ను తలపించింది. విద్యార్థుల కోసం రెండు జతల బట్టలు రాగా, ఒక జత పంపిణీ చేసి మరొక జత అలాగే ఉంచినట్లు గుర్తించారు. గతంలో జరిగిన పలు విషయాలను సైతం ఉపాధ్యాయులు ఎంఈవోకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఉపాధ్యాయులు తనకు సహకరించడం లేదని హెచ్ఎం సైతం ఎంఈవోకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. హెచ్ఎం, ఉపాధ్యాయుల మధ్య గొడవలతో విద్యార్థులు నష్టపోతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంత తతంగం జరుగుతున్నప్పటికీ అధికారులు చర్యలు ఎందుకు చేపట్టడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఎంఈవోను వివరణ కోరగా.. ఇది అంతర్గత విచారణ అని, నివేదికను డీఈవోకు అందజేస్తామని, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చర్యలు ఉంటాయని తెలిపారు.

బోధన్ పట్టణంలోని శ్రీ విజయసాయి హైస్కూల్‌లో విద్యార్థులకు ముగ్గుల పోటీలను శుక్రవారం నిర్వహించారు. హైస్కూల్ అకడామిక్ ఇన్‌చార్జి సువర్చల, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం కల్పన న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. – బోధన్, జనవరి 3

లారీ ఢీ.. భార్యాభర్తల దుర్మరణం

నవీపేట, జనవరి 3: మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి లారీ ఢీ కొట్టిన ఘటనలో భార్యాభర్తలు దుర్మరణం చెందారు. ఎస్సై వినయ్ కథనం ప్రకారం.. ఫకీరాబాద్‌కు చెందిన భార్యాభర్తలు మగ్గిడి లక్ష్మణ్(55), రాజమణి(50) అబ్బాపూర్(ఎం) గ్రామంలో ఉంటున్న కూతురు వద్దకు మోటర్ సైకిల్ వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తున్నారు. ఎదురుగా వస్తున్న లారీ అతివేగంగా బైకును ఢీ కొట్టింది. దీంతో భార్యాభర్తలు అక్కడికక్కడే మృతి చెందాడు. వీరు డెయిరీ నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నారు. వీరికి కూతురు, కుమారుడు ఉన్నారు. కుమారుడు ప్రవీణ్ రెంజల్ పీఎస్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. మృతుల కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

పెగడాపల్లిలో దారుణం

- పొలంలో దమ్ము పనులను అడ్డుకున్న వ్యక్తిపైకి కేజ్‌వీల్స్ ట్రాక్టర్‌ను ఎక్కించిన వైనం
- ఒకరికి తీవ్రగాయాలు
- నిందితుడిపై కేసు నమోదు

బోధన్ రూరల్, జనవరి 3: బోధన్ మండలంలోని పెగడాపల్లి గ్రామంలో శుక్రవారం దారుణం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం.. గ్రామానికి చెందిన బొమ్మనగాడి లింగం వరి నాట్లు వేసేందుకు తన వ్యవసాయ క్షేత్రంలో కేజ్‌వీల్స్‌తో దమ్ము పనులు నిర్వహిస్తున్నాడు. పక్క పొలానికి చెందిన బబ్లు తన నాటు వేసిన పొలంలో బురదపడడంతో దమ్ము కొడుతున్న ట్రాక్టర్‌ను అడ్డుకున్నాడు. పక్కకు జరగాలని లింగం సూచించినప్పటికీ జరగకపోవడంతో కోపంతో ట్రాక్టర్‌ను బబ్లుపైకి ఎక్కించాడు. ఈ ప్రమాదంలో బబ్లుకు తీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు క్షతగాత్రుడిని నిజామాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు దవాఖానకు తరలించి చికిత్స అందిస్తున్నారు. బోధన్ రూరల్ పోలీసులు ఘటనా స్థలాన్ని చేరుకొని వివరాలు సేకరించారు. బాధితుడు బబ్లు భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మశ్చేందర్‌రెడ్డి తెలిపారు. పాత కక్షలతోనే ఘటన చోటు చేసుకున్నట్లు భావిస్తున్నామని ఎస్సై పేర్కొన్నారు.

Public notice for loss of papers in Registered Sale Deed

Notice is hereby given to the Public at large that the Registered Sale Deed bearing Doc. No. 2414 of 2007 dtd. 15-March-2007 executed and registered at SRO Bodhan between AP Housing Board Rep. by its Executive Engineer in favour of Smt. K.Vijaya Laxmi W/o. K. Prabhakar R/o. Bodhan for Residential property House No.8 LIG, Housing Board Colony, Shakkarnagar, Bodhan, Dist. Nizamabad. The said Regd. Sale Deed consist of total 10 papers, in which papers No. 7 to 10 has been lost some where and not yet traced out. If anyone found, kindly hand over to the undersigned on below stated address and get the reward.

Sd/- B. RAHUL, Advocate, Bodhan, Cell No. 9908673342

ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలి

మాట్లాడుతున్న బీసీ సంఘం నాయకులు

ఆర్మూర్‌టౌన్, జనవరి3: విద్యార్థుల పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలని, స్కాలర్ షిప్‌లు రూ.20 వేలకు పెంచి అందజేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ బీసీ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్డీవో కార్యాలయాన్ని శుక్రవారం ముట్టడించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు కొండవీటి శ్యామ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి కానుకగా స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొనసాతున్న నీటివిడుదల

మోర్తాడ్, డిసెంబర్ 3: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి యాసంగి పంటలకు కాలువల ద్వారా నీటివిడుదల కొనసాగుతున్నది. కాకతీయ కాలువకు 5500 క్యూసెక్కులు, లక్ష్మీ కాలువకు 200, అలీసాగర్ ఎత్తిపోతలకు 360, గుత్ప ఎత్తిపోతలకు 270, సరస్వతీ కాలువకు 700, వరద కాలువకు 5వేలు, మిషన్‌భగీరథకు 231క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 1091అడుగులు (80.5టీఎంసీలు) కాగా ప్రస్తుతం ప్రాజెక్ట్‌లో 1089.00అడుగులు (73.369 టీఎంసీలు) నీటినిల్వ ఉన్నది.

చోరీకి గురైన బైక్ లభ్యం

నవీపేట, జనవరి 3: మండల కేంద్రంలో మూడు వారాల క్రితం కూరగాయల సంతలో చోరీకి గురైన బైక్ శుక్రవారం సంతలోనే బాధితుడు బైక్‌ను గుర్తు పట్టి పోలీసులకు అప్పచెప్పాడు. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన టేకు పోశెట్టి మూడు వారాల క్రితం కూరగాయల సంతకు వచ్చాడు. బైక్‌ను రోడ్డు పక్కన పెట్టి సంతలోకి వెళ్లాడు. వచ్చే సరికి బైక్ చోరీకి గురి కావడంలో అదే రోజు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. చోరీకి గురైన బైక్‌ను నందిగామ గ్రామానికి చెందిన వ్యక్తి శుక్రవారం సంతకు తీసుకువచ్చాడు. తన బైక్‌ను గమనించిన బాధితుడు పోలీసులకు చెప్పడంతో వారు వచ్చి బైక్‌తోపాటు నిందితుడిని అదుపులో తీసుకున్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

రెంజల్, జనవరి 3: అనుమతిలేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు ఎస్సై సాయన్న శుక్రవారం తెలిపారు. గురువారం రాత్రి బోధన్ మండలం కల్దుర్కి వైపు నుంచి మండలంలోని సాటాపూర్ మీదుగా ఇసుక తరలిస్తుండగా పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ట్రాక్టర్‌ను జరిమానా కోసం సంబంధిత అధికారులకు అప్పగించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పాటలతో అవగాహన కల్పిస్తున్న పోలీసులు

బాల్కొండ, జనవరి 3: సైబర్ నేరాల సంఖ్య పెరిగిందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసు కళాజాత బృందం సభ్యులు అన్నారు. పోలీసు కళాజాత బృందం ఆధ్వర్యంలో మండలంలోని శ్రీరాంపూర్ గ్రామంలో నాటిక, పాటల ద్వారా ప్రజలకు శుక్రవారం అవగాహన కల్పించినట్లు ఏఎస్సై శంకర్ తెలిపారు. ఆన్‌లైన్ మోసాలకు గురైతే 1930 నంబరులో ఫిర్యాదు చేయాలని, మహిళలు వేధింపులకు గురైతే షీటీం నంబర్ 87126 59795, లేదా 100కు డయల్ చేయాలన్నారు.

PUBLIC NOTICE

All the public hereby informed that my client by name Sri Ramoji Satyanarayana S/o. Sri Ramoji Brahmaiah, resident of H.No.1-121/29, RTC Colony, Opp:VPS, Manik Bhandar Village of Makloor Mandal, Dist. Nizamabad is the absolute rightful owner, title holder and possessor of the Layout Plot No.52 in Survey No.483/1 in GPLP No.5/83-84, measuring total site area: (40'-0"+32'-0") 2 x 62'-0"= 248.00 Sq.yards or 208.00 Sq.mts, situated at RTC Colony, Perkit Village of Armoor Mandal, Dist. Nizamabad, as bounded by: North: Plot Nos 59 and 60, South: 20'-0" wide Road, East: Plot No.51 and West: Plot No.53, which is purchased by my client from Are Gangadhar S/o. Lingaiah, R/o. Bheemgal through his Agreement of sale cum GPA Agent Vennu Srikanth S/o.Nagesh, R/o. Bada Bheemgal vide Registered Sale deed Document No.2965/2020 dated: 04-06-2020 of SRO Armoor and my client is in peaceful possession of the said property. That the Registered Link Documents of the said plot of my client **Registered Sale deeds Document Nos. 960/1984 dated: 03-08-1984 of Sub-Registrar Armoor and Registered Agreement of sale cum General Power of Attorney document No.2189/2004 dated 15-12-2004 of Sub Registrar**, Armoor have lost by my client on road on 20-11-2024 at 12-30 PM while traveling on bike from Armoor to perkit. My client made all his efforts to trace out, but not traced out. In this regard my client lodged complaint on 07-12-2024 through Mee-Seva to the S.H.O. P.S. Armoor. It is hereby notify and warned to the general public that if any person or persons misuse the above said lost sale Deed and Registered Agreement of sale cum General Power of Attorney document they will be doing the same on their own risk and are liable to face the civil and criminal action initiated by my client. If anybody found the said Registered Documents, the same may be returned by approach to my client or to my office. Further it is informed that my client entered into agreement of sale of the said plot with kaneende Lakshmi D/o. Shyamrao, R/o. Donkal. As such not to make any transaction of the said plot of my client with any others and if anybody have any objection, they may come to my office along with relevant documents and proof within (7) days from the date of publication of this notice.

Sd/- AMITABH KIRAD, Advocate, Venkateshwara colony, Mamidipally, Armoor, Dist.Nizamabad, Cell: 9848249694

హత్య కేసులో నలుగురి రిమాండ్

ఎడపల్లి, జనవరి 3: మండలంలోని జైతాపూర్ గ్రామానికి చెందిన దుడ్డు సాయిలు హత్య కేసులో నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి శుక్రవారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై వంశీకృష్ణారెడ్డి శుక్రవారం తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం... మండలంలోని జైతాపూర్ గ్రామానికి చెందిన దుడ్డు సాయిలు భార్య చంద్రకళకు అదే గ్రామానికి చెందిన రాజలింగంతో వివాహేతర సంబంధం ఉండేది. ఈ విషయం సాయిలుకు తెలియడంతో భార్యను పలు మార్లు మందలించాడు. దీంతో అడ్డు తొలగించుకునేందుకు భర్తను హత్య చేసేందుకు పథకం పన్నింది. సమీప బంధువులైన రాజలింగం, స్వరూప, బాపూనగర్ గ్రామానికి చెందిన మనోజ్ సాయంతో సాయిలును ఆయన భార్య గతేడాది జనవరి8న హత్య చేయించింది. దావత్ పేరుతో పిలిచి గ్రామ శివారులో మద్యం తాగించి తలపై బండ రాయితో మోది హత్య చేశారు. అనంతరం బైక్‌పై మృతదేహాన్ని తీసుకువచ్చి రైలు పట్టాలపై పడేశారు. మృతదేహం పైనుంచి రైలు వెళ్లిన అనంతరం తల, మొండెం కావడంతో అక్కడి నుంచి ఇంటికి వెళ్లారు. సాయిలు రైలు ప్రమాదంలో మృతి చెందినట్లు చిత్రీకరించే ప్రయత్నం చేశారు. పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి నిందితులను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

కారు ఢీ.. ఒకరి మృతి

నందిపేట్, జనవరి 3: మండల కేంద్రంలోని నందిపేట్–నిజామాబాద్ రోడ్డుపై గురువారం రాత్రి కారు ఢీకొనగా కొత్తపల్లి నాని అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. ఎస్సై కథనం.. కొత్తపల్లి నాని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూర్ జిల్లాకు చెందినవాడు. ఆయన మరికొందరు వ్యక్తులతో కలిసి మండలంలోని బాద్గుణ గ్రామానికి మేస్త్రీ పనులు చేసేందుకు వచ్చాడు. గురువారం రాత్రి మండల కేంద్రంలోని పలుగుట్ట వద్ద రాత్రి భోజనం చేసి తిరిగి వస్తుండగా నిజామాబాద్ వైపు నుంచి వస్తున్న కారు అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. కొత్తపల్లి నాని అక్కడికక్కడే మృతి చెందాడు. ఢీకొన్న కారు నందిపేట్ గ్రామానికి చెందిన బుడ్డ శివ దిగా గుర్తించారు. ప్రమాద సమయంలో ఆయనే కారు నడుపుతున్నాడు. మృతుడి సోదరుడు ప్రశాంత్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

అప్పుల బాధ భరించలేక ఒకరి ఆత్మహత్య

నవీపేట, జనవరి 3: అప్పుల బాధ భరించలేక ఒకరు జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నవీపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పాల్ద గ్రామంలో చోటు చేసుకున్నది. ఏఎస్సై మోహన్‌రెడ్డి కథనం ప్రకారం.. పోలీస్ స్టేషన్ పరిధిలోని పాల్ద గ్రామానికి చెందిన గాండ్ల నర్సయ్య(49)కు భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. కొన్ని రోజుల క్రితం అప్పులు చేసి ఇద్దరు కూతుళ్ల పెండ్లి చేశాడు. అప్పు ఇచ్చిన వారు ఒత్తిడి చేయడంతో జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో గురువారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌లో నిజామాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. భార్య లలిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై వివరించారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ మృతి

బాల్కొండ, జనవరి 3: రోడ్డు ప్రమాదంలో గాయపడిన మండలంలోని నాగంపేట్‌కు చెందిన బీమానోల్ల మల్లయ్య భార్య ప్రమీల (40) చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై నరేశ్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. ప్రమీల శుక్రవారం మధ్యాహ్నం తెప్ప తీసేందుకు మండలంలోని నాగంపేట్ నుంచి బస్సాపూర్ ఎక్స్ రోడ్డుకు వస్తుండగా వెనుక నుంచి వచ్చిన స్కూటీ ఢీకొట్టింది. ప్రమీల తలకు తీవ్రగాయాలు కావడంతో చికిత్స నిమిత్తం 108లో ఆర్మూర్ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి కుమారుడు ముత్యం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

ఆర్మూర్‌టౌన్, జనవరి3: పట్టణంలోని జడ్పీ ఉన్నత బాలుర పాఠశాలను ఎంఈవో రాజగంగారాం శుక్రవారం తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని నిర్వాహకులను ఆదేశించారు.

జిల్లాకోర్టు ప్రాంగణంలోని పీపీ గంగారెడ్డి మెమోరియల్ హాలులో నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతిఒక్కరూ క్షణికావేశంలో తప్పులు చేయకుండా ఆలోచించాలని సూచించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

– వినాయక్‌నగర్, జనవరి 3

ఇందూరు మహిళలకు రాష్ట్రస్థాయి పూలే పురస్కారాలు

పురస్కారాలు అందుకున్న టి. అరుణ, విజయలక్ష్మి

ఖలీల్‌వాడి, జనవరి 3 : సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర ఉత్సవ కమిటీ, బీసీ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ సేవలందించిన మహిళలకు పూలే రాష్ట్రస్థాయి ప్రతిభా పురస్కారాలను శుక్రవారం అందజేశారు. మోస్రా జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయిని టి.అరుణతోపాటు సామాజిక సేవలందిస్తున్నందుకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వంజరి సంఘం ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి పురస్కారాలను అందుకున్నారు. వీరికి రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి సీతక్క, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ పురస్కారాలు అందజేశారు.

జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ నళిని

డిచ్‌పల్లి, జనవరి 3 : మండలంలోని సుద్దపల్లి సాంఘిక సంక్షేమ పాఠశాలకు చెందిన విద్యార్థులు సాత్విక, సావిత్రి జాతీయస్